**వరంగల్ :** మత్స్యకారుల ఉపాధికి దోహదపడుతున్న ఉచిత చేపపిల్లల పంపిణీపై ఈసారి కూడా నీలినీడలే కమ్ముకున్నాయి. గత ఏడాది ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ ఆలస్యంగా మొదలుపెట్టింది. కాంట్రాక్టర్లు కూడా అంతగా ఆసక్తి చూపలేదు. సమయం దాటిపోవడంతో 50శాతానికి చేపపిల్లల పంపిణీ లక్ష్యంగా మార్చుకున్నా దానిని కూడా పూర్తి చేయలేకపోయారు. 2024-2025 సంవత్సరానికి రూ.1.59 కోట్ల విలువైన 1.41 కోట్ల చేప పిల్లల సరఫరాకు టెండర్లు పిలిచినా చివరకు 46.71 లక్షల చేపలను 324 చెరువులు, కుంటల్లో వదిలారు. ఈసారి ముందస్తుగానే రుతుపవనాలు పలకరించినా చేపపిల్లల టెండర్ల ఊసే లేకుండా పోయింది. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతూ నీలి విప్లవాన్ని సాధించే దిశగా మొదలుపెట్టిన చేప పిల్లల పంపిణీ ఈసారి కూడా వర్షాలు సమృద్ధిగా కురిసే సమయంలో పంపిణీ చేసే పరిస్థితి లేదని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వర్షాలు సమృద్ధిగా కురుస్తేనే నీళ్లు వచ్చే పరిస్థితులు ఉన్నాయి. ఈ పరిస్థితులో పంపిణీ ఉంటుందా లేదా అనే సందేహాలు మత్స్యకారుల్లో ఏర్పడ్డాయి.




ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 09-06-2025 పేజీలు : 6




# చేప పిల్లల పంపిణీపై నీలినీడలు

## పహల్గాంపై పార్లమెంటు సమావేశం నిర్వహించాలి

- మావోయిస్టులతో చర్చలు జరపాలి
- రాష్ట్రంలో ప్రజాసమస్యలపై పోరాటం తప్పదు
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య

నర్సంపేట, ప్రజాజ్యోతి

భారత్, పాక్‌లకు వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకుంటామని చెప్పి కాల్పుల విరమణకు ఒప్పించినట్టు అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేసిన ప్రకటనపై ప్రధాని మోడీ వివరణ ఇవ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు,




4 లో..

## పూర్తి అయిన ధాన్యం కొనుగోళ్లు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు క్లోజ్

ఫలించిన సమీక్షలు, పర్యవేక్షణలు జిల్లాలో సాఫీగా సాగిన కొనుగోళ్ళ ప్రక్రియ

హర్షం వ్యక్తం చేసిన రైతంగం భాగస్వామ్యం అయిన అధికారులకు అభినందనలు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



3

# డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మరిపెడ ప్రెస్ క్లబ్ సభ్యులు



మరిపెడ,జూన్08(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ గా నియమించబడిన డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్ ను ఆదివారం మరిపెడ ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకులు లంబాడ ప్రజల ఆకాంక్షల ప్రతీక,డోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు గుండె చప్పుడు అయినా జాటోత్ రామచంద్రునాయక్ కాంగ్రెస్ అధిష్టానం డిప్యూటీ స్పీకర్ గా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఎస్టీ సామాజిక వర్గం నుంచి రాష్ట్రంలో సముచిత ప్రాధాన్యత కల్పించడంపై సర్వత్ర హర్షాతిరేఖాలువ్యక్తమవుతున్నాయన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనతి కాలంలోనే రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు స్వీకరించి,మరింత ప్రజాసేవ అందించే భాగ్యం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అధిష్టానం తనపై ఎలాంటి బాధ్యత ఉంచిన శిరసావహిస్తానని అన్నారు.తన నియోజకవర్గ ప్రజలే తనకు దేవుళ్ళని, తాను ఏ పదవిని స్వీకరించిన నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేను సత్కరించే వారిలో మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా,ప్రధాన కార్యదర్శి రాంపల్లి వీరాంజి,గౌరవ సలహాదారు షేక్ సత్తార్ పాషా, పసునూటి వేణుగోపాల్,సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్,ఆర్గనైజేషన్ సెక్రటరీ జిన్నా లచ్చయ్య,ప్రెస్ క్లబ్ సభ్యులు అక్తర్ పాషా, కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,నాయకులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వరంగల్ సిటీ, జూన్8(ప్రజాజ్యోతి):
నగరంలోని రంగశాయిపేటకు చెందిన దబ్బుకట్ల భాస్కర్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. మృతుడికి భార్య సోమలక్ష్మి, కూతురు ప్రజ్ఞ శ్రీ, కుమారుడు రోహిత్ ఉన్నారు. అతని కుటుంబానికి చేయూతనందించాలన్న ఉద్దేశంతో భాస్కర్ బాల్యమిత్రులు రంగశాయిపేట క్లోజ్ ఫ్రెండ్స్(ఆర్.సి.ఎఫ్) (1989-90) బ్యాచ్ మిత్రుల ఆధ్వర్యంలో ఆదివారం రూ. 35,000 లు భాస్కర్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, న్యాయవాది శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆపదలో ఆదుకున్న వారే అసలైన మిత్రులు, అందుచే దబ్బగట్ల భాస్కర్ కుటుంబానికి చేయూతనందించడానికి బాల్యమిత్రులంతా ముందుకు వచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.రంగశాయిపేట క్లోజ్ ఫ్రెండ్స్ చేస్తున్న ఈ సహాయానికి తక్షణమే స్పందించి సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ జడ్జి కంచ ప్రసాద్, శంకేశి గణేష్ లు ప్రత్యేక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేర్ల అనిల్ కుమార్, శంకేశి కమలాకర్, నాగపురి శ్రీనాథ్, దామెరకొండ సంతోష్, కందికొండ జనార్ధన్, ఎలమకంటి రాంబాబు, కంచె చంద్రశేఖర్, శ్రీపాద మనోహర్, దోమ రమేష్, మునుకుంట్ల శ్యామ్, దామెరకొండ నిరంజన్, ఎండి అహ్మద్ పాష, వెనిశెట్టి వెంకటేశ్వర్లు,కర్రె రాజ్ కుమార్, బిక్కి శ్రీధర్, సిరువోరు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ వికాస్ పరిషత్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి




హనుమకొండ, జూన్ 8 (ప్రజాజ్యోతి):
సామాజిక స్పృహ గల మేధావుల కలయికతో ఏర్పడిన భారత్ వికాస్ పరిషత్ ఆశయాలు ముందుకు తీసుకుపోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బివిపి దక్షిణ ప్రాంతీయ ప్రధాన కార్యదర్శి డి పురుషోత్తం శాస్త్రి అన్నారు. బీవీపీ తెలంగాణ రాష్ట్ర వర్క్ షాప్ ఆదివారం హనుమకొండలోని వాగ్దేవి కళాశాల సెమినార్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పురుషోత్తం శాస్త్రి మాట్లాడుతూ, బీవీపీ ఆశయాలు, లక్ష్యాలను వివరించారు. బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షత వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం బివిపి ప్రాంత అధ్యక్షులు నాగ శేఖర్ గుప్తా సభను ప్రారంభించారు. బివిపి దక్షిణ ప్రాంతీయ సంయుక్త కార్యదర్శి ఈడి నాగరాజు ఆర్ఎస్ఎస్ ప్రాంతా సహ కార్యవాహ మల్లికార్జున పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రాంత పరిధిలోని 25 శాకాల నుండి 100 మంది ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో, రాష్ట్ర రీజినల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, వివి నాగేందర్, మాధవిలత, ఫణి కుమార్ తదితరులు బివిపి సభ్యుల బాధ్యతలు విధులు సంపర్క్ సేవ, సమర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీవీపీ ఓరుగల్లు శాఖ గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలతో రూపొందించిన కీ అచీవ్మెంట్స్ ఆల్బమ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఓరుగల్లు శాఖ కార్యదర్శి శివరామకృష్ణ, కే సత్యనారాయణ, ఫైనాన్స్ కార్యదర్శి మాధవి, బి వెంకటరెడ్డి, చంచలగర్వాల్, వివేకానంద ప్రసాద్, రత్న మంజుల, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ మన అగ్రిటెక్ వ్యవసాయ పరికరాల షాపును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాయపర్తి, జూన్ 8,ప్రజాజ్యోతి
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఎదురుగా పెరికేడు గ్రామానికి చెందిన అప్పోజు సేనాధిపతి , నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ మన అగ్రిటెక్ (వ్యవసాయ పనిముట్ల)షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొని టెంకయాలు కొట్టి,రిబ్బన్ కట్ చేసి,ప్రారంభించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూమండలంలోని రైతులం దరికీ నాణ్యమైన పనిముట్లు, అందుబాటులో ఉండే ధరల లో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్, రవీందర్ రెడ్డి మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,మండల ముఖ్య నాయకులు వర్ధన్న పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మందాటి సుదర్శన్ రెడ్డి , పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచారి,స్థానిక నాయకులు గుగులోత యాకుభూ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని సోనియాను సన్మానించిన ఐఏఎస్ రవి

మరిపెడ,జూన్08(ప్రజాజ్యోతి)



మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలం లచ్చతండాకు చెందిన సోనియా జేఈఈ ఎస్టీ కేటగిరీలో ఆల్ ఇండియా 63వ ర్యాంక్ సాధించింది. నిరుపేద కుటుంబానికి చెందిన కిస్టు-సుజాతలు రోజువారి కూలీ పని చేస్తూ కూతురు సోనియాను ఈఎంఆర్ఎస్,సి ఓ ఈ కురవి గురుకులంలో చదివిస్తున్నారు.ఈ క్రమంలో జేఈఈ అడ్వాన్స్ 2025 ఆల్ ఇండియా ఎస్టి కేటగిరీలో 63వ ర్యాంకు సాధించింది.దీంతో సానియాను ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్చ తండాలో ఆదివారం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టిఏస్పిసిబి) సభ్య కార్యదర్శి గుగులోత్ రవి ఐఏఎస్ సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ నరేందర్, జి.కిషన్,జీ. నీలా,బి.జమ్లా,జి. భగవన్య,జి.శ్రీను,తండా పెద్దలు, తండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి ఎస్సై రాజేందర్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

రాయపర్తి, జూన్ 8 ,ప్రజా జ్యోతి




రాయపర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ముత్యం రాజేందర్ను ఆదివారం,వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిశాలువాతో సన్మానించిన కార్యక్రమం ఆదివారం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలోరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లోనాయకులు అందరూ నూతన ఎస్ఐ ను సన్మానించి శుభాకాంక్షలు తెలి పారు. ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ రాయపర్తి మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతలను కాపాడ్డానికి పోలీస్ శాఖ వారికి అన్ని రకాలుగా సహకరిస్తామని అన్నారు,ఎస్సై రాజేందర్ చట్టాల పరిరక్షణకు అందరూ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి , దేవాలయ చైర్మన్ కృష్ణమాచారి, మాజీ వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్దరబోయిన వెంకన్న మండల ముఖ్య నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి అయిన ధాన్యం కొనుగోళ్లు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు క్లోజ్

### ఫలించిన సమీక్షలు, పర్యవేక్షణలు జిల్లాలో సాఫీగా సాగిన కొనుగోళ్ళ ప్రక్రియ

### హర్షం వ్యక్తం చేసిన రైతంగం భాగస్వామ్యం అయిన అధికారులకు అభినందనలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 08 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి జీవించే రైతన్నలకి అండ దండ గా ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం పని చేసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆదేశాల మేరకు, రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ జారీ చేసిన సూచనల మేరకు జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా ముగిసిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఇందులో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్క అధికారిని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. గత ఏప్రిల్ 1వ తేదీన జిల్లాల్లో సన్న రకం కి 107, దొడ్డ రకం కి 193 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 300 కేంద్రాల ద్వారా 1,64,211.160 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసామని 380 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ అయ్యాయన్నారు. జిల్లాలో కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేందుకు తీసుకొన్న చర్యల గురించి కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు ముందస్తుగా ఏర్పాట్లపైన తగిన శిక్షణ ఇచ్చామని, రైతులకు సరిపడా టార్పలిన్లు అందజేశామని, వడ్లు తూర్పారా పట్టేందుకు 120 అధునాతన ఆటోమేటిక్ యంత్రాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. తగినన్ని గొనె సంచులు సరఫరా చేయడంతో పాటు, ధాన్యం రవాణా చేయుటకు సరిపడా లారీలు ఏర్పాటు చేసామని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు నేరుగా కొనుగోలు కేంద్ర ఇంచార్జులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ, క్షేత్ర స్థాయి పరిశీలన జరిగిందని తెలిపారు. వాట్సప్ గ్రూపులో రోజువారీగా వాతావరణ సూచనలు చేస్తూ రైతులను అప్రమత్తం చేసామని, ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా సంబందిత మండల తహసిల్దార్ నుంచి మొదలుకుని జిల్లా స్థాయి అధికారులు కేంద్రాలు సందర్శించి ఆయా సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా తగు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రతీరోజు పర్యవేక్షణలు, టెలికాన్ఫరెన్స్ , గూగుల్ మీట్ ద్వారా పలు సూచనలు చేసామని, మిల్లుల వద్ద దిగుమతులను రోజువారి పర్యవేక్షణ చేపించడం జరిగిందని తెలిపారు. గన్ని బ్యాగుల సరఫరా, ధాన్యం రవాణ, సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో ఎటువంటి సమస్యలు లేకుండా చూసినట్లు తెలిపారు. ప్రతిరోజు కొన్ని కొనుగోలు కేంద్రాలు సందర్శించి అక్కడి సమస్యలను పరిష్కరిస్తూ వారికి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను తూ. చ తప్పకుండ అమలు చేస్తూ రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక స్థాయిలో ఈ సీజన్ లో కేంద్రాలకు వచ్చిన ప్రతీ గింజను కొన్నామని కలెక్టర్ తెలియజేసారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మధ్య దళారులకు బలి కాకుండా ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకు పంటను అమ్ముకున్నామని రైతులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అధిక దిగుబడికి వరినీ ముందుగా సాగుచేయాలి : అదనపు జిల్లాకలెక్టర్



**నర్సంపేట, ప్రజాజ్యోతి** మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర సందర్భంగా, నర్సంపేట మండలంలోని ముద్దంపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యా రాణి ముఖ్య అతిథిగా పాల్గొని వరి పంటను ముందుగా సాగు చేయడం వల్ల అధిక దిగుబడి, తెగుళ్లు, చీడపీడల ప్రభావం తగ్గించవచ్చని రైతులకు సూచించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలలోనూ రైతులు దృష్టి పెట్టాలన్నారు. మెట్ట పంటల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. శ్రీధర్ ప్రభుత్వ పథకాలు, ఎండా బీడు భూముల్లో సాగు చేయదగిన పంటలు, నీరు తక్కువ ఉన్న భూమిల్లో నీటి కుంటల ప్రాముఖ్యత, డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యం ద్వారా నీటి సమర్థవంతమైన వినియోగం గురించి వివరించారు. అధిక నీటిని వినియోగించే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు ఎంచుకోవాలని సూచించారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. రాజు వికసిత్ కృషి సంకల్ప్ యాత్ర యొక్క ముఖ్య లక్ష్యాలు, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతుల అమలు, కేంద్ర ప్రాయోజిత పథకాల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కలిగించారు. జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,ఖరీఫ్ సీజన్‌లో అనుసరించవలసిన యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడి రకాల వివరాలతో పాటు, శాస్వత సాగు కోసం రైతులు వ్యవస్థాత్మకంగా ప్రణాళిక చేయాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమం రైతుల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందిస్తూ, సమగ్ర వ్యవసాయ విధానాల అమలుకు మార్గం వేసింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వెంకన్న, డా. వీరన్న, అసిటెంట్ డైరెక్ట్ ఆఫ్ అగ్రికల్చర్ నర్సంపేట డా. దామోదర రెడ్డి, వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజకు పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, ప్రజాజ్యోతి** నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి నిలువ నీడనిచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని నూతనంగా ఇల్లు నిర్మించుకుంటున్న మద్దెల రామ వెంకటేశ్వర్లు దంపతులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు మాజీ కౌన్సిలర్లు, 22వ డివిజన్ మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల సారంగం గౌడ్, వేముల సారంగం గౌడ్, దండెం రతన్ కుమార్, ఎన్ఎస్ యు ఐ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్, వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తోకల శ్రీనివాస్, కాంగ్రెస్ వార్డు కమిటీ సభ్యులు తో గరు దేవేందర్, జీజుల కార్తీక్, ఎండి వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం,ఒకే ఎన్నిక బీజేపీతోనే సాధ్యం

### -జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్




**బయ్యారం, జూన్ 8. ప్రజాజ్యోతి** దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలోనే మార్పు సాధ్యమవుతుందని జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేష్ అన్నారు.ఇప్పుడు 'ఒకే దేశం ఒకే ఎన్నిక కూడా మోదీతోనే సాధ్యమని ఉద్ఘాటించారు.వన్ నేషన్ వన్ ఎలక్షన్' అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం బయ్యారం మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ మాట్లాడుతూ.. "స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్న ఇంకా బ్రిటిష్ విధానాల్ని అవలంబిస్తున్నామని మోదీ తరచూ చెబుతుంటారు.ఈ క్రమంలో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'కు సంబంధించి ప్రజల్లో చైతన్యం నింపాలని,ఇదో ప్రజా ఉద్యమంలా మారాలని మోదీ చెబుతుంటారు.దేశంలో లోక్ సభ ఎన్నికలప్పుడు, మళ్లీ వివిధ రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలకు మంత్రులు, నేతలు అక్కడకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల ప్రజల కోసం సమయం కేటాయించలేం. ఉపాధ్యాయులు కూడా ఎన్నికలు వచ్చినప్పుడల్లా మూడు నెలలపాటు శిక్షణ తీసుకుంటూ అదే పనిలో ఉంటున్నారు.దీనివల్ల ఎన్నో పనిగంటలు వృథా అవుతున్నాయి. ఒకేసారి ఎన్నికలు జరిగితే అనేక ప్రయోజనాలుంటాయి.మోదీ జీఎస్టీ తీసుకొచ్చారు.ఆర్టికల్ 370 రద్దు చేశారు.మోదీ హయాంలోనే ట్రిపుల్ తలాక్ విధానం రద్దయింది.రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలులో ప్రతిపక్షాలు ఎంత రాద్ధాంతం చేశాయో అందరికీ తెలిసిందే.ఇప్పుడు ఆపరేషన్ సిందూర్లో వాటి విలువేంటో తెలుస్తోంది.భవిష్యత్తు తరాలకు మంచి చేయాలనేదే ఆయన లక్ష్యం. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' కూడా భవిష్యత్తు భారతం కోసమే. అందుకే మేధావులు అన్నివర్గాల వారు ఆలోచించాలని అని పేర్కొన్నారు.వన్నం రామారావు మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' అమల్లోకి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి,ఉపాధ్యక్షులు,బొల్లి రామ్మూర్తి,ఇర్రీపోతుల శ్రీనివాస్,కురియాల చంద్రయ్య,దాసరి క్రాంతి కుమార్,సీనియర్ నాయకులు వన్నం రామారావు,అడపు జై ప్రసాద్,దేరంగుల రాంబాబు,జిల్లా కౌన్సిల్ మెంబెర్ మోకాళ్ళ విష్వేశ్వరరావు,మేదే ఉపేంద్ర,నద్దునురి మంగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పిన ఘటనలో వాహనాదారుడికి గాయాలు

**బయ్యారం,,జూన్ 8. ప్రజాజ్యోతి**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో రహదారిపై వాహనదారుడు మద్యం మత్తులో బైక్ నడుపుతూ అదుపుతప్పి ప్రమాదాన్ని గుర్తినట్లు స్థానికులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం టు వీలర్ నడుపుతున్న తుంగర నాగేందర్ మహబూబాబాద్ జిల్లా గుండ్రాతిమడుగు గ్రామానికి చెందిన వాహనదారుడికి బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి 108 వాహనంలో తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# పహల్గాంపై పార్లమెంటు సమావేశం నిర్వహించాలి

- మావోయిస్టులతో చర్చలు జరపాలి
- రాష్ట్రంలో ప్రజాసమస్యలపై పోరాటం తప్పదు - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య




**నర్సంపేట, ప్రజాజ్యోతి**
భారత్, పాక్‌లకు వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకుంటామని చెప్పి కాల్పుల విరమణకు ఒప్పించినట్టు అమెరికా అధ్యక్షులు ట్రంప్ చేసిన ప్రకటనపై ప్రధాని మోదీ వివరణ ఇవ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు, నర్సంపేట పట్టణంలోని గ్రీన్ రిసార్ట్ లో సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు 3వరోజు సీ హెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ.ట్రంప్ జోక్యంతో కాల్పుల విరమణ జరగడంపై దేశప్రజలు అవమానంగా భావిస్తున్నారన్నారు.

ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ ఖండించకపోవడం సందేహాలకు తావిస్తోందని తెలిపారు. పహల్గాంలో ఉగ్రవాదుల దాడి విషయంలో రాజకీయాలక తీతంగా అన్నిపార్టీలు, ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో మద్దతునిచ్చాయని గుర్తు చేశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిపై కేంద్రం విదేశాల్లో ప్రచారం చేస్తున్నదనీ, పార్లమెంటుకు మాత్రం చెప్పడం లేదని విమర్శించారు. ఈ సంఘటనపై ప్రధాని పార్లమెంటు సమావేశం నిర్వహించి ఎంపీల అభిప్రాయాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను ఒక్కరినీ కూడా అరెస్ట్ చేయకపోవడం సందేహాలకు తావిస్తోందని అన్నారు. ప్రపంచంలోనే భారత్ నాల్గవ అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రధాని మోదీ నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పడాన్ని తప్పుపట్టారు. ఒక శాతం ఉన్న కార్పొరేట్లు 40శాతం సంపదను కలిగి ఉన్నారని, 50 శాతం పైగా ఉన్న పేదల చేతిలో కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉందని అన్నారు. దేశంలో 42 శాతం మంది ప్రజలు ఉండటానికి కనీస సౌకర్యాలు లేకుండా బతుకుతున్నారని తెలిపారు. 30శాతం మంది ప్రజలకు పౌష్టికాహార లోపముందని వివరించారు. నెలకు రూ.26 వేల కనీస వేతనమివ్వాలని కార్మికులు పోరాటం చేస్తున్నారన్నారు. ఆకలి సూచికలో భారత్‌ది 111వ స్థానమని తెలిపారు. ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలని వామపక్షాలు, మేధావులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేసినా కొనసాగించడం దారుణమన్నారు. కాల్పుల విరమణకు సిద్ధమని, శాంతి చర్చలకు ఒప్పుకుంటున్నట్టు మావోయిస్టులు ప్రకటించినా కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం పట్ల తీవ్రంగా స్పందించారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా 2026 మార్చిలోపు మావోయిస్టులను లేకుండా చేస్తామని ప్రకటించడం సరికాదన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి కేశవరావు, భూమిక తదితరులను హతమార్చి శవాలను సైతం బంధువులకు ఇవ్వకుండా కేంద్ర బలగాలు శవాలతో రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. 500 మందిని చంపేశారని, అందులో అత్యధికంగా ఆదివాసీ మహిళలే ఉన్నారని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చాల్సిందేనని, లేదంటే గుణపాఠం తప్పదని జాన్‌వెస్లీ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి డబ్బులు లేవని, ఏం చేయాలని మాట్లాడటం సరైంది కాదని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హామీలిచ్చి నెరవేర్చకుంటేనే ప్రజలు గుణపాఠం చెప్పారని తెలిపారు. పేదలు వేసుకున్న గుడిసెల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిర్మించి వారికే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేని వాళ్లున్నారన్నారు. నివాసస్థలాల కోసం గుడిసెలు వేసుకున్న పేదలను ఖాళీ చేయిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పోరాటం చేస్తోందని, ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, సింగారపు బాబు, కొరబోయిన కుమారస్వామి, భూక్యా సమ్మయ్య, నమిండ్ల స్వామి, ఆరూరి కుమార్ హన్మకొండ శ్రీధర్, ఎండీ బషీర్, బోళ్ల సాంబయ్య, వి దుర్గయ్య, యార ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# 'మీ బండి ఎక్కడ ఉన్నా.. ఇక్కడ ఫైన్ వేస్తాం' అంటున్న దామెర పోలీసులు..?

- పోలీస్ చలాన్ తో జర భద్రం - ఒక్కసారి మీకు వేసిన చలాన్ క్షుణ్ణంగా పరిశీలించుకోండి
- జాతీయ రహదారిపై ఫోటో గ్రాఫర్లుగా పోలీసులు..! - రాంగ్ చాలాను కంప్లైంట్స్ గాలికి వదిలేస్తున్నరు



**వరంగల్ బ్యూరో, జూన్ 08 (ప్రజాజ్యోతి):**
మీ బండి ఎక్కడ ఉన్నా.. మా పరిధిలో పోలీస్ ఫైన్ వేస్తాం అన్నట్టు హనుమకొండ జిల్లా దామెర మండల పోలీసులు వ్యవహరిస్తున్నారు. గుడికి వెళ్లిన, బడికి వెళ్లిన, వాటర్ క్యాన్ కు వెళ్లిన ఏ చిన్న పనికి టూ వీలర్ బయటికి తీస్తే చాలు పోలీసులు సెల్ ఫోన్ లో ఫోటోలు తీయటం గంటల వ్యవధిలోనే చలాన్ అప్లోడ్ చేయడం మాములుగా మారిపోయింది. వందల సంఖ్యలో చాలానులు ఉన్న బండిని పట్టుకున్నాము..అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్న పోలీసుల తీరుపై సామాన్యులు మండి పడుతున్నారు. ఎక్కడో జాతీయ రహదారిపై ప్రయాణం చేస్తున్న వారు హెల్మెట్ ధరించక పోతే చాలానులు వేస్తే వాహనదారుల భద్రత కోసం ఫైన్ వేసినవారు అవుతారు. అలా కాకుండా కూరగాయల మార్కెట్లు దగ్గర, స్కూల్స్ దగ్గర, జాతీయ రహదారి పై వర్క్ నడుస్తున్న ప్లేస్ ల వద్ద ఉండి చాలానులు వేస్తూ సామాన్యులపై చలానుల భారం వేస్తున్నారని అంటూ సామాన్యులు మండి పడుతున్నారు. శుక్రవారం దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై కల్వర్ట్ పనులు జరుగుతున్న చోట ఇద్దరు పోలీసులు చెరో వైపు బైకుల ఫోటోలు తీస్తు చాలానులు చేస్తున్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన ఒకరు ఫ్యామిలీ తో దర్గాకు వెళ్లి వస్తుండగా పోలీసులు అడ్డువచ్చి ఫోటో తీస్తుండగా.. ఆ కుటుంబ సభ్యులు మేము ఇదే గ్రామానికి చెందిన వారము దర్గాకు దర్శనానికి వెళ్లి వస్తున్నాము.. మా ఇల్లు పక్కనే అని ఎంత వేడుకున్నప్పటికి ఫోటో తీసి చాలాను వేశారు. ఈ విధంగా చేస్తున్న పోలీసుల తీరుతో సామాన్యులు తీవ్రంగా మండి పడుతున్నారు. ఇటీవల ఏప్రిల్ 12 న దామెర పోలీస్ పరిధిలో టిఎస్ 24 బి 3245 నెంబర్ గల టూ వీలర్ కు దామెర పోలీస్ పరిధిలో హెల్మెట్ ధరించలేదని చాలను అప్ లోడ్ చేశారు. కంగు తిన్న సదరు టూ వీలర్ ఓనర్ పోలీస్ లాగిన్ లో ఫోటో చూసుకుంటే ఎవ్వరిదో ఫోటో కనిపించింది. తాను ఆ రోజు దామెర పోలీస్ పరిదిలోకి వెళ్లనే లేదు ఫైన్ ఎందుకు వేశారని ఖంగు తిన్నాడు. ఈ విధంగా పోలీసులు తమ టార్గెట్ కోసం ఇష్టరీతిగా ఫైన్ వేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

# మాగంటి గోపినాథ్ మరణం పార్టీకి తీరని లోటు

-బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్

**బయ్యారం,జూన్ 08. ప్రజా జ్యోతి**



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.వారి మరణానికి చింతిస్తూ తమ సంతాపాన్ని ప్రకటించారు.మాగంటి మరణం పార్టీకి తీరని లోటని,ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా, ప్రజానేతగా, కేసిఆర్ నాయకత్వంలో ప్రజల్లో మంచి నాయకుడిగా పేరు సంపాదించారని తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా పార్టీకి వినమ్రుడిగా ఉంటూ ప్రజా క్షేత్రంలో తనకై గుర్తింపు సంపాదించుకున్న గొప్ప నాయకుడు అంటూ మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు..తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరపున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాగంటి గోపీనాథ్ మరణంతో శోకసంద్రమైన కుటుంబ సభ్యులకు,మిత్రులకు, అభిమానులకు,తాత గణేష్ తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం ఆర్థిక సహాయం



**జనగామ (కొడకండ్ల) జూన్ 08 (ప్రజాజ్యోతి) :**
ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి కొడకండ్ల మండల ఫస్ట్ వచ్చిన విద్యార్థి గులాం సాదిక్ ను ఆదివారం గులాం రసూల్ ఫ్యామిలీ శాలువాతో సత్కరించి 28 వేల రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది. విద్యార్థి సాధిక్ పై చదువులలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# చిన్నారి ని ఆశీర్వదించిన గాదర్ల అశోక్



**టేకుమట్ల జూన్ 08 ప్రజాజ్యోతి న్యూస్**
టేకుమట్లమండలంలోని గర్మిళ్లపల్లి(కొత్తపల్లి)వాస్తవ్యులు దాసారపు రాజు – సంధ్యారాణి దంపతుల కుమారుడు ఎబినేజర్ ప్రథమ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్ గౌడ్. ఈ కార్యక్రమంలో గర్మిళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దాసారపు కుమార్, కార్యదర్శి దొంతుల రమేష్,దాసారపు సమ్మయ్య,క్రిష్ణస్వామి తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**హనుమకొండ, జూన్8(ప్రజాజ్యోతి):** పద్దెనిమిది ఏళ్ల క్రితం స్కూల్ తరగతి గదిలో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులందరూ ఒకే చోట కలుసుకున్నారు. నాటి తరగతి గది మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఒకరినొకరు అలైబలై చేసుకొని ఆప్యాయంగా పలకరించుకు న్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను ఆహ్వానించి వారిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కాజీపేట మండలం తరాలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-08 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ రాంధన్ మరియు వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా పిలుచుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎం రాంధాన్ మాట్లాడుతూ నాడు క్రమశిక్షణతో చదువుకోవడం మూలంగానే నేడు మీరు ఈ స్థాయికి వచ్చి జీవనం సాగిస్తున్నారని అందుకు ఆనందంగా ఉందని అన్నారు. మిమ్మల్ని చూస్తుంటే మాకు గత స్మృతులు గుర్తుకొస్తున్నాయని తెలియజేస్తూ మీ అందరికీ మా యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులంతా ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారావు, అంజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజ్ దేవ్, లక్ష్మీ నర్సమ్మ, కౌసరునిస బేగం, విజయలక్ష్మి, పూర్వ విద్యార్థులు సురేష్, సత్యమూర్తి, మోహన్, జబ్బర్, మౌనిక, సుమలత, కిరణ్మయి, లావణ్య లతో పాటు మొత్తం 41 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులను కాపాడేందుకు రక్తదానం చేయాలి

**రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి**

**తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరం**

**ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో శిబిరం**




**వరంగల్ బ్యూరో, జూన్ 08 (ప్రజాజ్యోతి)::** తలసేమియా చిన్నారులను కాపాడేందుకు రక్తదానం చేయాలని అన్ని అసోసియేషన్స్ ముందుకు రావాలని రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి పులుపునిచ్చారు. తలసేమియా బాధితులను కాపాడేందుకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ ఆవరణలో ఆదివారం రక్తదాన శిభిరంను ఏర్పాటు చేశారు. ఈ రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్ విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించినారు. తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్త దాన శిబిరం ఏర్పాటుచేసిన ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ డాక్టర్లను అభినందించి జిల్లాలో ప్రతిఒక్క అసోసియేషన్, స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు ముందుకు వచ్చి రక్త దాన శిబిరం నిర్వహించి రక్తం కొరత లేకుండా చూసి తోటి వారికీ సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ చరణ్, డాక్టర్ శ్యామ్, డాక్టర్ దినేష్ ఇండియా డెంటల్ అసోసియేషన్ వరంగల్ డాక్టర్లు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వరంగల్ డాక్టర్లు, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి ని శాలువా, షీల్డ్ తో సత్కరించారు.

# ప్రజల ముంగిట్లోకి “సంక్షేమ పథకాలు”

**-పేదల సొంతింటి కల నెరవేరబోతోంది..**

**దోర్నకల్,జూన్08(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో పేద మధ్యతరగతి నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని టౌన్ ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ, మాద శ్రీనివాస్, ఖాదర్ బాబా అన్నారు.అదివారం రోజున దోర్నకల్ పట్టణంలో యాదవ్ నగర్ లో వీరబోయిన ఉపేందర్ నూతన ఇందిరమ్మ ఇళ్ళకు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజా చేసి కొబ్బరికాయ కొట్టి,ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేద కుటుంబాల పేదింటికలను నెరవేరిచేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు.పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, వారు చెప్పారు .అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని,పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల



లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీలం శ్రీనివాస్, డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, రెడ్డబోయిన శంకర్, ఏపూరి రమణయ్య, జిరాక్స్ మహేష్, పొన్నరి ప్రవీణ్, దాసరి నాని యాదవ్, రామకోటి, కాల సుశీల్, బికసాని రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రమోషన్ లేకుండా పీజిటీ బాధ్యతలు

**- సోషల్ వెల్ఫేర్ గురుకుల హిందీ ఉపాధ్యాయుల ఆవేదన**



**వరంగల్ సిటీ, జూన్ 8 (ప్రజాజ్యోతి):** ఏళ్ల తరబడి ప్రమోషన్లు లేకుండా పనిచేస్తున్న గురుకులాల హిందీ ఉపాధ్యాయుల సమస్యలపై ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు. ఆదివారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ హాల్ లో ఇటీవల నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని సోషల్ వెల్ఫేర్ గురుకులాల హిందీ ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు హిందీ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వీరిలో చాలామంది టీజీటీలుగా ఎనిమిదేళ్లకు పైగా విధులు నిర్వహిస్తుండగా, ఇప్పటివరకు పీజీటీలుగా ప్రమోషన్ కలగలేదని తెలిపారు. ఇతర సబ్జెక్టుల మాదిరిగా హిందీ టీచర్లకు కూడా పీజీటీ పోస్టులకై అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే ప్రతి పాఠశాలలో టీజీటీ, పీజీటీ పోస్టులు ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలపై ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించడాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె. ఆనంద్, మాడిశెట్టి సుధ, మీరాబాయి, శిరీష, పి.సరిత దేవి, పోయిందా బేగం, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# దోర్నకల్ లో ఘనంగా కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**రామచంద్రుడితోటే దోర్నకల్ అభివృద్ధి సాధ్యం**

**బత్తు శ్రీనివాస్ యాదవ్**



**దోర్నకల్,జూన్08(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ గా నియమించబడిన సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం దోర్నకల్ ముత్యాలమ్మ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల తో బాణాసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు .ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాస్ యాదవ్, మాట్లాడుతూ లంబాడ ప్రజల ఆకాంక్షల ప్రతీక,దోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు గుండె చప్పుడు అయినా జాటోత్ రామచంద్రునాయక్ కాంగ్రెస్ అధిష్టానం డిప్యూటీ స్పీకర్ గా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఎస్టీ సామాజిక వర్గం నుంచి రాష్ట్రంలో సముచిత ప్రాధాన్యత కల్పించడంపై సర్వత్ర హర్షాత్రేఖాలువ్యక్తమవుతున్నాయన్నారు. అనతి కాలంలోనే రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు స్వీకరించి,మరింత ప్రజాసేవ అందించే భాగ్యం కల్పించిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.తన నియోజకవర్గ ప్రజలే తనకు దేవుళ్ళని, తాను ఏ పదవిని స్వీకరించిన నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో, టౌన్ అధ్యక్షుడు యల్లావుల హరికృష్ణ, డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాద శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, కేశ బోయిన కోటిలింగం, ఉద్యమకారుడు మామిడి నాగరాజు,రెడ్డబోయిన శంకర్, కాల సుశీల్,శెట్టి వెంకన్న ఫరీద్, మహేష్, దాసరి నాని యాదవ్,,తాళ్లపల్లి రాము,బండి ఉదయ్, కొత్తయాకేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తపేట-గంధంపల్లి సంతను సీతంపేట రోడ్డుకు తరలించి ప్రారంభించిన ఎమ్మెల్యే

**బయ్యారం, ,జూన్ 8. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో ప్రతి ఆదివారం ఎంతో ట్రాఫిక్ తో నడిచే సంతను ప్రమాదాలు నివారించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఊరకుంట చెరువుపై ట్యాంకు బండ్ నిర్మాణ పనులు తొందరగా పూర్తి కావస్తున్న సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఆదివారం కొత్తపేట-గంధంపల్లి సంతను సీతంపేట రోడ్డుకు తరలించి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు లేకుండా, భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చేసిన ఎమ్మెల్యే కీ,జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయాలని మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దేందుకు ఎక్కువ నిధులు మంజూరు చేయాలని కోరారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అతి త్వరలో కొత్తపేట గంధంపల్లి గ్రామంలో పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కారుబోతుల రామ్మూర్తి,సురేష్,కొల్లిపాక రవి,పుల్లూరి బాలరాజు,పెనుగొండ పుల్లయ్య,బొమ్మ కంటి రాంబాబు,బుర్ర దుర్గారావు,కొండ సంతోష్, మరికంటి శ్రీను,భూక్య శ్రీను,బానోతు రాజు, పాతూరి శ్రీను,రామయ్య, యాకూబ్,కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 20ఏళ్ళ తరువాత ఒకే వేదిక పై విద్యార్థులు



**ఇల్లందకుంట,జూన్08( ప్రజాజ్యోతి):**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరం లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం 20 సంవత్సరాల తరువాత పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకొని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు... వివిధ వృత్తులలో, ఉద్యోగులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాడు గడిపిన విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తు చేసుకున్నారు. మొబైల్ ఫోన్ లో సెల్ఫీ ఫోటోలు తీసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. చదివిన స్కూల్ రూమ్స్ పాఠశాల ఆవరణ కలియచూసుకొని మురిసిపోయారు. స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం అంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో డ్యాన్సులతో అదరగొట్టేశారు. జన్మనిచ్చినది తల్లిదండ్రులైతే.. తప్పుడు మార్గంలో నడవకుండా బెత్తముతో దండించి విద్యాబుద్ధులు నేర్పి సమాజంలో మంచి మార్గంలో నడవడానికి మార్గం చూపెట్టి, జీవితానికి అర్థం చెప్పిన అప్పటి ఉపాధ్యాయుల అడ్రస్ తెలుసుకొని స్కూలుకు రప్పించుకొని శాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి విద్యార్థులంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆడిన ఆటలు ,పాడిన పాటలు చిలిపి చేష్టలు గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మాజీ ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్, శ్యామ్ సుందర్, నాగభూషణ్, కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులన గుర్తుపెట్టుకుని పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు.. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ తమ కుటుంబాలను ఉన్నత స్థితిలో తీర్చిదిద్దుకోవాలని ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ భవిష్యత్తులో అందరూ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.. విద్యార్థులు తమ చేసే ఏ పనినైనా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలని ఏ పనైనా బతుకుదెరువుకు సంబంధించినదేనని తమ చేసే వృత్తిని చిన్నతనంగా భావించకూడదని సూచించారు.. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ముషం తిరుపతి, కొత్తూరు స్వప్న ,వెంగళ రమేష్,కండే రమేష్ రావుల రవికిరణ్,రవి, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసిన బీజేపీ నాయకులు

### బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి



**జమ్మికుంట, జూన్08( ప్రజాజ్యోతి ):**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్‌ను ఆదివారం ఉదయం కరీంనగర్‌లోని ఆయన నివాసంలో ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి కనగర్తి గ్రామంలో ఉన్న పలు పనుల పై బడ్జెట్ కేటాయించాలని కోరగా ఎంపీ బండి సంజయ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు..ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బండి రాజు, బూత్ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,బండి సాంబరాజు, మాడిజోడి రవీందర్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య




**జనగామ (కొడకండ్ల) జూన్ 08 (ప్రజాజ్యోతి) :**
ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ప్రాథమిక పాఠశాల కొడకండ్ల ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాఠశాల ఉపాధ్యాయులు ఇంటి ఇంటికి తిరిగి తల్లి దండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు వివరించి బడిఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, కవిత, వెంకటయ్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**జనగామ (కొడకండ్ల) జూన్ 08 (ప్రజాజ్యోతి) :**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. మండలంలోని నర్సింగపురం గ్రామ పరిధిలో పాలకుర్తి రోడ్డు వైపుగా వెళ్తున్న, స్టేషన్ ఘనపూర్ మండలంలోని కోమటిగూడెం గ్రామానికి చెందిన గుడేల్లి కుమార్ (50) బైక్ అదుపు తప్పి కిందపడగా అక్కడికక్కడే మృతి చెందాడనీ ఎస్సై చింత రాజు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## గౌడ కులస్తుల రేణుక ఎల్లమ్మ దేవి ప్రతిష్టాపన

**ఎల్కతుర్తి జూన్ 8 (ప్రజా జ్యోతి)**



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వీరనారాయణపూర్ గ్రామంలో ఆదివారం ఉదయం 8: 39 నిమిషాలకు జేష్ఠ శుభ్ దాదశి స్వాతి నక్షత్ర యుక్త కర్కాట లగ్న సుముహూర్త శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి, జమదగ్ని మహాముని శిలా యంత్ర ప్రాణ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు గుడి దాతలు భక్తులు రేణుక ఎల్లమ్మ దేవి పూజలో పాల్గొని గుడిలో ఆటపాటలతో నృత్యాలు వేసుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు గౌడ సంఘం అధ్యక్షులు మండ సారంగం నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య

**ఆత్మకూరు, జూన్ 08 (ప్రజాజ్యోతి)::**



ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గూడెప్పాడు గ్రామపంచాయతీ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయ భూములకు వెళ్లే దారిలో వేప చెట్టుకు గుర్తుతెలియని వ్యక్తి మగ వ్యక్తి ఉరివేసుకొని వేలాడుతున్నాడు. గమనించిన రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇట్టి వ్యక్తికి సుమారు 70 నుండి 80 సంవత్సరములు వయస్సు కలిగి నీలిరంగు మరియు తెలుపు గీతల ఆఫ్ షర్టు, ఆకుపచ్చ రంగు గల గీతల గల్లలుంగి ఉండి, పసుపు రంగు నైలాన్ తాడుతో ఉరివేసుకుని ఉన్నారు. మృతిని ఎడమ కన్ను బొమ్మ దగ్గర పులిపిరి ఉన్నది. ఇట్టి వ్యక్తిని గుర్తుపట్టిన వారు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వవలసిందిగా పోలీసులు కోరారు.